# నిర్ణయం

దోనేపూడి
ప్రేమదులారి

''శవాన్ని బయటకు తీసుకురండి'' అక్కడ గుమిగూడిన వాళ్లలో ఒకాయన గట్టిగా అరిచాడు.

ఒక్కసారిగా ఏడ్పులతో ఆ ప్రాంతం దద్దరిల్లిపోయింది.

''నారాయణ...నారాయణ...నారాయణ'' నెమ్మదిగా శవాన్ని బయటకి తెచ్చి గేటు బయట గోడకానించి కూర్చోబెట్టారు.

''ఏరా అబ్బాయ్! రెడీయా?'' పాడె కడుతున్న వ్యక్తినడిగాడు పురోహితుడు.

''అయిపోయిందండీ పంతులుగారు'' పాడెని చుడుతూ తెచ్చిన తాడుని చివర్లో పాడెకి ముడివేస్తూ అన్నాడా వ్యక్తి.

అందరూ శవానికి చుట్టూ మూగారు.

లక్ష్మికి మాత్రం బయటకి రావాలనిలేదు. అలా స్థాణువులా లోపలే కూర్చుండిపోయింది.

''పాపం బాగా షాక్ తగిలినట్లుంది. హఠాత్తుగా పోయాడాయె. ఏడ్వడానికి కూడా చేతగానట్లు అప్పటినుంచీ అలాగే కూర్చుండిపోయింది. ఇంత చిన్న వయసులోనే ఇంత పెద్ద కష్టం వచ్చిపడింది. ఎలా తట్టుకుంటుందో ఏమో?''


''ఆవిడని కాస్త కనిపెట్టి వుండండి. పచ్చి మంచినీళ్లు కూడా ముట్టుకోలేదు''

ఇలా ఎవరికి తోచిన విధంగా వాళ్లు వ్యాఖ్యానిస్తున్నా నోరు మెదప బుద్ధవడంలేదు లక్ష్మికి. ఈ సానుభూతి చూపిస్తున్న వాళ్లందరూ ఇంతకాలం ఏమైపోయారు? ఈ ఏడుస్తున్న వాళ్లందరూ ఇంతకాలం తను ఏడుస్తున్నా వినిపించుకోకుండా ఎక్కడుండిపోయారు?

రమాకాంత్ తన భర్తే కాని తనని భార్యగా ఎప్పుడన్నా చూసాడా? ఒక పనిమనిషిగా తనింట్లో స్థానమిచ్చాడు. పెళ్లి కాకముందే అతనెవరినో చేరదీసాడట. మరి ఆమెతో పెళ్లిచేయక ఈ పెద్దలు తన గొంతునెందుకు కోసారు? ఆ రోజు ఇది తప్పని ఒక్కళ్లూ అడ్డుపడలేదే? పెళ్లయిన తర్వాత కూడా అతను తననంతగా బాధిస్తుంటే ఎవ్వరూ ఖండించను కూడా ఖండించలేదే? ఇన్నాళ్లూ తనెంత బాధపడ్డా సానుభూతి కూడా చూపించని వీళ్లు ఈరోజు ఆ దుర్మార్గుడి హఠాన్మరణానికి ఇంతగా చలించిపోతున్నారే. తెగ తాగినవాడి బ్రతుకుకు ఇది అంత అనుకోని ముగింపా?

ఆమెకీ విషయాలేవీ అర్థం కావడంలేదు. పొరపాటున ఎవరిముందైనా అంటే తనకి లభించే రివార్డు ఆమెకి తెలియంది కాదు. అందుకే గరళ కంఠుడిలా అన్నింటినీ దిగమింగుకుని కూర్చుంటోంది.

తను ఏడ్వాల్సింది అతను పోయినందుకు కాదు. పైసా ఆస్తి కూడా లేకుండా తననిలా నట్టడవిలో ఒంటరిగా దిగ విడిచి పోయినందుకు! ఈ జనారణ్యంలో తనకి ముందు ఎలాంటి పాట్లు పడాల్సి వస్తుందో?



''ఆ అమ్మాయిని బయటకు తీసుకురండి'' బయటనుండి ఎవరో అరిచారు.

ఓ అయిదుగురు ముత్తయిదువలు లోపలి కొచ్చి లక్ష్మిని చెయ్యి పుచ్చుకుని బయటకు తీసుకువచ్చారు.

మూడుసార్లు శవం చుట్టూ ప్రదక్షిణ చేయమన్నారు. మౌనంగా ఎవరేమి చెప్పినా చెప్పినట్లు చెయ్యడమే తన పనన్నట్లు చెయ్యి సాగిందామె.

అతను బ్రతికుండగా తమిద్దర్నీ ఒక చోటికి చేర్చడానికి వీళ్లెందుకు ప్రయత్నం కూడా చేయలేదు?. ఇవాళ దగ్గరుండి అతని చుట్టూ ప్రదక్షిణం కూడా చేయిస్తున్నారు. ఎవరి ప్రవర్తనా అర్థం కావడంలేదు లక్ష్మికి.

బహుశా నా ప్రవర్తనా వీళ్లెవరికి అర్థం కాకుండా వుండి వుంటుంది. తన ఆలోచన తనకే నవ్వొచ్చింది. విరక్తిగా నవ్వుకుంది.

''నారాయణ...నారాయణ...నారాయణ''

పాడె పైకి లేచింది.

ఏడ్పులు మళ్లీ పెరిగాయి.

లక్ష్మికి అతడి శవం వెళ్లిపోతున్నా కళ్ల వెంట నీరు రావడంలేదు. ఇంతకాలం ఎన్నోసార్లు తనని కన్నీళ్లు పెట్టించిన అతను వెళ్లిపోతున్నా తనకి కన్నీళ్లు రావడంలేదు. నటించడం చాతకాక రావడంలేదు తనకి.

శవం కనుమరుగైంది.

ఏడ్పులు ఆగిపోయాయి.

బావి దగ్గర రద్దీ పెరిగింది. అందరూ స్నానం చేసి ఆ మైలని పోగొట్టుకోవాలనుకుంటున్నారు. శవాన్ని తాకిన మైలను వాళ్లలా పోగొట్టుకోగలరు. కానీ పెళ్లి పేరుతో అతను తననేమీ సఖం పెట్టకపోయినా లైసెన్స్‌డ్ వ్యభిచారం చేసి తన కంటించిన మైలను తను పోగొట్టుకోగలదా? తన కడుపులో పెరుగుతున్న అతని పాపం కాదు తన పాప ప్రాణాన్ని తుంచి వేయగలదా? తుంచి వేయాలి. తప్పదు.

ఈ ఆలోచనల మధ్య ఎవరు తన చేతిని పట్టుకున్నారో కూడా ఆమె గమనించలేదు. నెమ్మదిగా లోపలికొచ్చి ఓ మూల కూలబడింది.

కొందరు స్త్రీలు ఆమె చుట్టూచేరి వూరడించడానికి ప్రయత్నిస్తున్నారు.

'మీరేమీ నన్ను ఊరడించక్కర్లేదు. అతను పోవడంవల్ల నాకు నష్టం, కష్టం ఏమీ కలగడం లేదు. దయచేసి మీరందరూ అవతలకు వెళ్లిపోండి' గట్టిగా అరవాలనుకుంది.

అలా అరిస్తే ఈ సానుభూతంతా ఎంత కక్షగా మారుతుందో ఆమెకు తెలుసు. పెళ్లయిన ఈ రెండేళ్లలో తను నేర్చుకుందిదే.

ఒక్క మాట మాట్లాడితే చాలు దాని నుం: మరో వందలకొద్దీ అర్థాలనెలా తీయాలో ఈ మనుషులకు తెలుసు. ఎవరేమి మాట్లాడిన నోరు మెదపకుండా కూర్చోవడమే మం: పని.

కాసేపు ఎవరికి తోచిన విధంగా వాళ్ళ సానుభూతిని ప్రకటించి సాయంత్రమ య్యేసరికి అందరూ వెళ్లిపోయారు. బా దగ్గరవాళ్లు ఒకరిద్దరుతప్ప.

క్రమంగా లోకాన్ని చీకటి ఆవరించసాగింది తన బ్రతుకెప్పుడో చిమ్మచీకటైపోయింది నీరసంగా కదలకుండా ఆ మూలే పడుకుం లక్ష్మి.

ఎవరో లైటు వేసారు.

కాంతి...

తను భరించలేకపోతోంది. లైటు తీసేం మని అరవాలనిపిస్తోంది.

తన గొంతుని తనే నొక్కేసుకోవడ ఆమెప్పుడో నేర్చుకుంది.

అలా ఎంతసేపు పడుకుందో కూడా తెలీద మెళుకువ వచ్చేసరికి మాటలు విన్పి స్తున్నాయి. అంతకుముందు తనమీ విపరీతమైన సానుభూతిని కురిపించిన వ శవం వెళ్లిపోయింది కాబట్టి విమర్శనాస్త్రా సంధిస్తున్నారు.

''ఎంత గుండె నిబ్బరంతో వుందో చూ: శవం వెళ్లిపోతున్నా కళ్లవెంట ఒక్క నీటి చు రాలేదు''

''కసాయివాడైనా చనిపోయాడంటే అయ్యె పాపమంటాం. ఆ మాత్రం జాలికూ కలగలేదా ఈ భార్యగారికి.''

''ఆరునెలలుగా... ఆ బంధం కూ

కూడా ఆమెని బాధించలేదా? దాని క్కారకుడైన మనిషి మట్టిలో కలిసిపోతుంటే ఒక్క నీటి చుక్కయినా కంటి నుంచి రాలేదు చూడు''

ఇలాంటి మాటలు ఇకముందు ఇంకెన్ని వినాలో విరక్తితో ఆమె మనసు మూలిగింది.

బ్రతికున్నంత కాలం తనని బాధించిన అతని ప్రతిరూపాన్ని తన కడుపులో జాగ్రత్తగా భరించగలదా? కడుపుమీద గట్టిగా కొట్టుకోవాలనిపించిందామెకు.

''నాకీ పాపం వద్దు. ఈ భారాన్ని నేను మోయలేను'' అరవాలనిపించింది.

తండ్రి పోయిన తర్వాత పుట్టిన పిల్లని ఈ లోకం ఎలా చూస్తుందో తాను ఊహించ గలదు. పిల్లవాడు కాకుండా పిల్ల పుడితే? ఆమె తనకిలాగానే ఇన్ని కష్టాలు పడుతుందేమో?

భయంతో వణికిపోయిందామె. ఇంతవరకూ వున్న నిబ్బరాన్ని కోల్పోయింది.

ఆడపిల్ల... ఆడపిల్ల...

ఈ మగరాక్షసుల మధ్య అబల బ్రతుకుతన జీవితం గుర్తుకొచ్చిందామెకి. తన కూతురు భవిష్యత్తు కూడా ఇలా కాకూడదు.

గర్భస్రావం, తన ప్రాణానికి ముప్పయినా చేయించుకోవాలి.

ఈ నిర్ణయానికి వచ్చిన ఆమెకు ఇంకా బంధు రాబందుల మాటలు వినిపిస్తూనే వున్నాయి.

మైనస్ ఇంటూ మైనస్ ప్లస్ అవుతుంది. కష్టాల మీద కష్టాలు వస్తే మునుపటి కష్టాలే సుఖాలవుతాయి.

దెబ్బమీద దెబ్బ తగిలితే మనసూ మొద్దుబారిపోతుంది.

## అమాయకుడు

రాము, సోము బార్లో కూర్చొని మందు కొడుతున్నారు. రెండు పెగ్గులు అయ్యాక రాము అన్నాడు ''ఆ జగ్గారావ్ శుద్ధ అమాయకుడోయ్... ఓరోజున మార్కెట్లో ఎదురైతే నా చేతి సంచి చూపించి, ఇందులో ఏమున్నాయో చెప్పుకొంటే, ఇందులోని సగం గుడ్లు నీకే ఇచ్చేస్తాను అన్నానోయ్! కానీ చెప్పలేకపోయాడు.''

రాము పగలబడి నవ్వుతుంటే సోమూ శృతి కలిపాడు. మందుకొట్టటం పూర్తయ్యాక బిల్లుకట్టి ఇద్దరు బైటకు వచ్చారు. ఇద్దరూ చెరో సిగరెట్ అంటించి ఇళ్ళకు వెళ్ళటానికి విడిపోతుండగా సోము అడిగాడు ''ఒరే రాము ఇంతకీ నువ్వు జగ్గారావ్‌ను అడిగినపుడు అసలు ఆ సంచిలో ఏమున్నాయి?''

- పి. రాధిక (హంససాగర్)

అంతవరకూ అంధకారమలముకున్న ఆమె మనసులో ఒక్కసారిగా కాంతిరేఖ ప్రసరించింది.

ఆడపిల్లనే కంటాను. ఈ కష్టాల్ని పట్టించుకోని ఈ సంప్రదాయాలకి భిన్నమైన పెంపకంతో పెంచుతాను. ఆడపిల్లంటే ఇలా వుండాలనేట్లు పెంచుతాను.

ఈ నిర్ణయానికి వచ్చిన తరువాత ఆమె మనసు కొంచెం తేలిక పడింది.

★